

విశాలాదరణం

"రాస్కేల్ ! స్టుపిడ్ !! ...."

కిలకిల నవ్వులతో కేరింతలతో గలగలమంటూ కోలాహలంగా ఉన్న లేడీస్ వెయిటింగ్ రూమ్ ఒక్కసారిగా విస్తబ్ధమయింది. ఒకరి ముఖా లొకరు చూసుకుంటూ కళ్లతో ఒకరి నొకరు ప్రశ్నించుకున్నారు కొమ్మ లందరూ. సమాధానం దొరక్కపోగా, అందరి కళ్లు విశాల మీద పడ్డాయి.

విశాల విసురుగా ప్రవేశించింది. ప్రవేశిస్తూనే బుసబుసమంది. చేతిలోని పుస్తకాల్ని టేబుల్ మీదకు విసిరింది. బెంచిమీద కూలబడి అరచేతిని నుదుటిమీద పెట్టి, అరు సెకన్లు కళ్లు మూసు కుంది. వెంటనే కళ్లు తెరిచి తనమీద ఎన్ని జతల కళ్లు కేంద్రీకరింపబడ్డవో లెక్కించింది.

'ఫూల్, ఇడియట్, బ్రూట్' అంది చివరి అమ్మాయి దాకా లెక్కించి.

'నేనేనా ?' ఆ చివరి అమ్మాయి భయం భయంగా ముందుకొచ్చింది.

విశాల జవాబు చెప్పలేదు. వాకిలివేపు చూస్తూ 'ఇలాంటి రోగ్స్‌ను ఏంచేయాలో నాకు బాగా తెలుసు. ప్రిన్సిపాల్‌కు చెప్పి డిస్మిస్ చేయించక పోతే, నా పేరు ....' అంటూ కసిగా ఊగింది.

విషయమేదో చాలా సీరియస్‌గానే ఉందని కని పెట్టిన అమ్మాయి లందరూ ఏదో కూడబలు క్కున్నారు. గుసగుసలాడుకున్నారు. డిస్మిస్ కాబోయే అభాగ్య వ్యక్తిమీద వారికి జాలి కలి గింది. ఎలాగైనా ఈ (విశాల) కాళికాదేవి రౌద్రాన్ని శాంతపరచి ఆవిడ తన ప్రతిజ్ఞను ఉపసంహ రించుకొనేలా చేయాలనుకున్నారు.

'ఎవరే, అన్ని పేర్లు గల ఆ మహానుభావుడు ?' అంది రాజ్యలక్ష్మి, విశాల—కోపాన్ని తగ్గించాలనే ధోరణిలో.

రాజ్యలక్ష్మి ఆ (ద) పిల్లలకు పెద్ద; వయసు లోనూ, మాటల్లోనూ.

'ఇంకెవరు! ఆ ధర్మారావే.' రాజ్యలక్ష్మి వైపు తిరక్కుండానే జవాబు చెప్పింది విశాల.

'ఏమన్నా డేమిటి?'

'నోటి కొచ్చినట్లు వాగుతాడు. నేను జూలియట్ నట; జున్నుగడ్డనట; మిస్ కాలేజీనట; మాలా సిన్హానట' ఆవేశంతో చెప్పుకుపోతోంది విశాల.

'వండ్రఫుల్ .... వండ్రఫుల్' విజయ చప్పట్లు కొట్టింది.

'వండ్రఫులేమిటే? ఫూల్' విజయను సంబో ధించింది విశాల. విజయ బదులు చెప్పింది:

'కాకపోతే ఏమిటి? నీ అందాన్ని మెచ్చుకొని నీకు బిరుదుల్నిస్తుంటే గర్వించవలసింది బాధపడ్డా వేమిటి ?'

'విజయా ! ఇలాంటి విషయాల్ని అంత తేలిగ్గా తీసివేయగూడదు. నీకు తెలియదు. ఈరోజు అతను కూసే కారు-కూతలను మనం ఉపేక్షించి ఊరుకుంటే ఏమవుతుందో తెలుసా ? రేపు ఇంకొక డంటాడు. తర్వాత కాలేజీ అంతా అంటు జాడ్యంలా ప్రాకిపోయి అందరూ విశాలను మారు పేర్లతోనే పిలుస్తుంటే, విశాల తన అసలు పేరును గూడ మర్చిపోతుంది' రాజ్యలక్ష్మి అంది.

'అంతదూరం ఎందుకు? రేపు నీ వెంటబడి నిన్నే అలాంటి మాటలంటుంటే ఊరుకుంటావా ?'' విజయ నడిగింది విశాల.

'ఏం చేస్తావేం ? వాళ్ళ రౌడీ నెంబరు వన్‌లు. దేనికైనా తెగించినవాళ్ళు. వాళ్ళతో విరోధం పెంచు కోటం అవివేకమంటాను' అని విజయ జవాబు.

'పిరికిదాని వంటావు. నిబోటివా ళ్ళందబట్టే వాళ్ళ ఈవిధంగా చెలరేగటం. ఐ కెనాట్ టాలరేట్. ప్రిన్సిపాల్‌కు రిపోర్టుచేసి తీర్తాను' విశాల దృఢంగా అంది.

'తొందర పడొద్దు విశాలా ! విజయ చెప్పిన దాన్లో నిజం లేకపోలేదు. ప్రిన్సిపాల్‌కు రిపోర్టు చేస్తే, ఆయనేం చేస్తాడు ? జరిమానా వేస్తాడు. లేక డిస్మిస్ చేస్తాడు అనుకుందాం. మనకు ఒరిగే దేమిటి ? కాలేజీ నుంచి డిస్మిస్ చేయబడ్డంత మాత్రాన అతను నిన్ను అల్లరిపెట్టక వదుల్తాడా? అదీగాక డిస్మిస్‌చేస్తే అతని లైఫే నాశనం అవు తుంది.'

'మనల్ని అల్లరిపెట్తే, మన ఇంటెగ్రటీ, పర్స నాలిటీ, లైఫూ—అన్నీ నాశనం కావటంలా'?— విశాల.

'అది కాదు విశాలా! నా అభిప్రాయం సామ దాన భేదోపాయాలతో అతనిలో సద్వర్తన కలుగజేయా లని' రాజ్యలక్ష్మి అంది.

'సంస్కరిద్దామనా ? అలాంటి ప్రయత్నాలు చేయకు. నిన్ను కూడ సత్కరిస్తాడు'—ఓ కంఠం

'ఏవిధంగా ?' ఓ ప్రశ్న.

ఆ ప్రశ్నకు జవాబు రాకముందే, రాజ్యలక్ష్మి అంది :

'నాకేం భయంలేదు. నా ప్రయత్నం నేను చేసి తీర్తాను.'

'ఏం చేస్తానంటావ్?' విశాల అడిగింది.

రాజ్యలక్ష్మి కొంతసేపు ఆలోచించింది. 'రాఘవ్ తెలుసుగా ?'

'ఫస్టుమార్కుల్ని గుత్తకు తీసుకున్నతనేనా !' పూర్ మార్కు కళ్ళు పెద్దవి చేసింది.

అవునన్నట్లుగా కాలేజీ—గంట మ్రోగింది.

'ధర్మారావుకు రాఘవ్ అంటే భయం. మనం ముందుగా రాఘవ్‌ను కలుసుకుని అతనిచేత ధర్మారావుకు చెప్పిద్దాం, పిచ్చి పిచ్చి వేషాలు వేసి ఆడపిల్లల్ని అల్లరిపాలు చేయవద్దని. రాఘవ్ మాటను తీసేయలేడు ధర్మారావు.

'ఈ రౌడీ—ధర్మారావు ఆ మాటలు రాని రాఘవ్‌కు భయపడటమేమిటి?' విజయ ఆశ్చర్యంగా ప్రశ్నించింది.

''అదంతేలే. ధర్మారావు జనకునికి తన పుత్రుడి సంగతి బాగా తెలుసు. అందుకని అప్పట్లో ధర్మారావు రూమ్మేటు అయిన రాఘవ్‌తో పుత్రుణ్ణి ''అల్లరి చేయకుండా కనిపెట్టు నాయనా'' అన్నాడుట. తర్వాత రెండుమూడుసార్లు తన స్వేచ్ఛకు రాఘవ్ అడ్డుతగుల్తున్నాడని ధర్మారావు రూం మార్చాడు. అయినా అతనంటే భయంగానే ఉంటాడుట— రాఘవ్ ఎక్కడ తన జనకునికి రిపోర్టు రాస్తాడోనని' రాజ్యలక్ష్మి చెప్పింది.

'అది సరే; మాటలు రాని రాఘవ్ అంటావేమిటి? విశాల, విజయను ప్రశ్నించింది.

'అంటే, అసలు మాటలు రావని గాదు; ఎవరి తోనూ మాట్లాడడు. చాల రిజర్వుడులే' విజయ నొసల్ని ఎగరేసింది.

'ఇంతకీ ఏం తేల్చావే రాజీ?' విశాల పుస్తకాల్ని చేతుల్లోకి తీసుకుంటూ అడిగింది.

'సాయంత్రం రాఘవ్‌తో మాట్లాడుదాం ఉండు' అన్నది రాజ్యలక్ష్మి.

'నే నుండనే; నువ్వే మాట్లాడు, ఆ మాట్లాడే దేదో'.

'కథానాయికవి నీవు లేకుండానా ?' అంటూ రాజ్యలక్ష్మి దారితీసింది క్లాసురూంకు.

2

ఆ రోజు సాయంకాలం కాలేజీ—హోల్—బెల్ అయింది. లెక్చరర్ పాఠం ఆపేసి, ప్లాట్‌ఫారం దిగి వెళ్ళిపోయాడు. విద్యార్థులు ఒక్కొక్కరే వెళుతున్నారు.

రోజూ లెక్చరర్ వెళ్ళగానే, వెయిటింగ్ రూముకు దారితీసే అమ్మాయిలు ఈరోజింకా బెంచీలమీదనుండి కదలకపోవటం విద్యార్థులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. కొంతమంది ప్రశ్నార్థ కంగా, అమ్మాయిలవేపు చూస్తూ ముందుకు వెళ్తు న్నారు. మరికొందరు వరండాలో ఏదో పనిఉన్న వారిలాగా ఆగిపోయారు. క్లాసురూం ఖాళీ అయింది. రాఘవ్ తలవంచుకుని మెల్లిగా నడుస్తున్నాడు వరండావేపు. అమ్మాయిల బెంచీ—ముందునుండే వెళ్ళాలి వరండాలోకి. అలా వెళే ప్రతివాళ్ళూ ఆ బెంచీలపైనుండే 'కలర్‌ఫుల్' శాల్తీలపై ఒక చూపును విసరి, ఒక పోజు పారేసి వెళ్తారు సహ జంగా. కాని, రాఘవ్ కన్నెత్తి చూడడు. తల వంచు కుని నడుస్తాడు.

రాజ్యలక్ష్మి గొంతు సవరించుకుంది:

''రాఘవ్‌గారూ !''

రాఘవ్ ఆగాడు. జరుగకూడని, జరుగరాని సంఘటనేదో జరిగినట్లయింది అతనికి. తల పైకెత్తి ఒక క్షణంలో సగంసేపు అమ్మాయిల్నందరిని కలయ జూసి ''పిల్చారా?'' అన్నాడు

''మీతో కొంచెం మాట్లాడాలి. అలా వెయిటింగ్ రూంకు ఒకసారి వస్తారా?'' అంది రాజ్య లక్ష్మి మెల్లిగా.

రాఘవ్ ఏదో సమాధానం చెప్పబోయాడు. ఇంతలో వరండాలోనుంచి 'అచ్ఛీ' అంటూ ఒకటే తుమ్ము; వెంటనే నవ్వులు. రాఘవ్ వెళ్ళిపోయాడు.

రాజ్యలక్ష్మి, విశాల, విజయ— ఈ త్రయం లేడీస్ వెయిటింగ్ రూంలో చాలాసేపు ఆగారు. కాని, రాఘవ్ రాలేదు. అరగంట గడిచింది. 'అదే మిటే, అవసరంగా మాట్లాడాలి రమ్మనమంటే రాలేదు?' అని అడిగింది రాజ్యలక్ష్మి.

'నే చెప్పలేదుటే, అతను ఎవరితోనూ మాట్లాడే రకంగాదు. అలాంటప్పుడు అమ్మాయిలతో ఏం మాట్లాడ్తాడు ?' అంది విజయ.

''ఏం, మాట్లాడితే ?''

'సిగ్గు కాబోలు.'

'కాదే, భయం.'

'కొరుక్కు—తింటామనా ?' ముగ్గురూ నవ్వారు. ఒక అరగంట వెయిట్‌చేసి, ఆ అమ్మాయిలు వెళ్ళిపోయారు.

వెళ్ళిపోయారన్న మాటే గాని, వారు ముగ్గురూ రాఘవ్‌ను గురించి, ధర్మారావ్‌గురించి ఆలోచించ కుండా ఉండలేకపోయారు. ఎవరికి తోచిన విధంగా వారు ఊహాగానం చేసుకున్నారు. ముగ్గురూ మూడువిధాలుగా (ఆ విధాలు ఇక్కడ అప్రస్తుత మని కథకుల ఊహాగానం) ఊహాగానం చేసినా ఆ మూడు విధాలలోను ఒక సామ్యం ఉంది.

అది ఏమిటంటే ధర్మారావు రౌడీ అనీ, రాఘవ్ మంచివాడే అయినా చాల 'రిజర్వుడు' అనీ. (ఫెయిర్‌సెక్స్ అయివుండిగూడ) తమంతట తాముగా 'మీతో మాట్లాడాలి'రమ్మనమని రాఘవ్‌ను కోరినా, అతను రాకపోవటంవల్ల వారి అహం దెబ్బ తిన్నదనే చెప్పాలి. ముఖ్యంగా విశాల అలా అను కుంది. కాగా, విజయ ''ఆఁ, అతనికి ఆడవాళ్ళంటే తగని భయం; పోనిద్దూ'' అని తేల్చివేసింది.

విజయ వెలిబుచ్చిన అభిప్రాయంలో నిజం లేకపోలేదేమో అని అనుకోవలసివచ్చింది రాజ్య లక్ష్మికి. కారణం ఆ మర్నాడు జరిగిన సంఘటనే.

సదరు మర్నాడు సాయంకాలం కాలేజీ వదల గానే, అమ్మాయిలు ముగ్గురూ బెంచీలమీద నుండి కదలకుండానే క్లాసులోనుండి బయటికి వెళ్ళే ప్రతివ్యక్తిని గమనిస్తున్నారు. తలా ఒక పోజు విసరి, లాల్చీ[illegible] సంయుతం ఉన్న కొద్ది పాటి కాలర్‌ను సవరి[illegible]ంటూ అమ్మాయిలవైపు దృష్టిసారిస్తూ వెళ్ళారు. కాని, అమ్మాయిలకు కావలసిన ఆ రాఘవ్—నామధేయుడు మాత్రం అసలు కన్పించలేదు. రాజ్యలక్ష్మి ఖాళీ క్లాస్ రూంలో నలుమూలలా వెతికింది 'ఎక్కడైనా నక్కాడేమో' అన్న విజయ—మాటననుసరించి. రాఘవ్ అయితే కన్పడలేదు గాని, రాఘవ్ కూర్చునే బెంచీమీద ఒక నోట్‌బుక్ కన్పించింది. రాజ్యలక్ష్మి మనసులో ఏదో తళుక్కున మెరిసింది. వెంటనే వెళ్ళి ఆ నోట్‌బుక్ తెచ్చింది. అది రాఘవ్ ఇంగ్లీషు నోట్సు. 'ఈ సారి తన నోట్సుకోసమైనా మనతో వచ్చి మాట్లాడకపోతాడా' అన్నది రాజ్యలక్ష్మి. ఏమో చూద్దాం పద అన్నది విజయ.

ఒక పావుగంట తర్వాత అమ్మాయి అందరూ వెయిటింగ్ రూంనుండి బయల్దేడరి స్టెయిర్ కేస్‌మీదుగా క్రిందికి దిగుతున్నారు. స్టెయిర్ కేస్ 'స్క్రూ' ఆకారంలో ఉంది వెడల్పు తక్కువ అయినా, పైకొచ్చేవారు, క్రిందికి దిగేవారు స్క్రూ మధ్యలో తారసిల్లినపుడు తప్పుకోటానికి వీలైనంత జాగా వుంటుంది. రాజ్యలక్ష్మి విశాల, విజయ వరుసగా మెట్లు దిగుతున్నారు సగం వచ్చిన తర్వాత క్రిందనుండి రాఘవ్ వస్తున్నాడని గమనించారు. 'రాజీ, హీరో వస్తున్నాడేవ్' అని పొడిదగ్గు దగ్గింది అల్లరిపిల్ల విజయ. ఆ దగు రాఘవ్‌కు

46—వ పేజీ చూడండి

తామరకొలను

"నువ్వు రావటం మానేయ్యి, వెళ్ళొద్దాం" అన్నాడు శేషగిరి.

"నేను వైద్యుడిని కాను"

"ఇపుడు కాకపోతే ఏం, ఎపుడయినా డాక్టరయ్యే వాడివేగా ? చాలా చోట్లనుండి డాక్టర్లు వస్తారు. ఆలోచించి చూడు."

"లేదు; నేను రాలేను. మీరు వెళ్ళిరండి నేను మా ఊరికి వెడతాను" అన్నాడు రమేశ్.

రత్న తలెత్తి రమేశుడివైపు చూసింది

"అపుడేనా ?" అన్నాడు శేషగిరి.

"నేను ఇక్కడికి వచ్చి తక్కువరోజు లయిందా యేం ? రెండున్నర నెలలు కావస్తోంది. మీరు అన్నం పెడుతున్నారు, నాన్న డబ్బుపంపిస్తున్నారని ఎన్నిరోజులు ఉండి పొమ్మంటారు ?"

"అయితే నాదో సలహా నేను బరోడానుండి రాగానే, నువ్వు వెళ్ళిపోదువుగాని, ఏమంటావ్ ?"

రమేశుడి భయమూ అదే— శేషగిరి లేనపుడు తనేమైనా అనుచితమైన పని చేస్తే ?— ఆ భయంతోనే తన ప్రయాణం సంగతి ముందుగానే చెప్పాడు.

కాని, ఇపుడు శేషగిరి—మాటలకు ఏం చెప్పాలో తెలియులేదతనికి. అతడింకా ఆలోచిస్తూండగానే రత్న శాంతమైన ధ్వనితో:

"అలాగే లెండి మీా రొచ్చాకనే రమేశ్ వెడతారు" అంది

రమేశ్ ప్రశ్నార్థకంగా రత్నవైపు చూశాడు. కాని, రత్న మొహం అటువైపు ఉంది

మర్నాడంతా శేషగిరి ప్రయాణపు హడావిడి ప్రతీ పనిలోను క్రమం తప్పరాదు. అంతా నీటుగా ఉండాలనే మనస్తత్వం అతడిది బరోడాలో ఉండేది నాలుగు రోజులే అయినా, బట్టలు మాత్రం కొంచెం ఎక్కువగానే సర్దుకున్నాడు

శేషగిర స్నేహితులతో కలిసి రాత్రి రైలులో ప్రయాణం చేశాడు వెళ్ళేముందు ఆశ, తండ్రి దగ్గరకొచ్చి.

"నాన్నా, గొంతులో నొప్పిగా ఉంది" అంది

శేషగిరి వెంటనే చేతిలోని సంచి కిందపెట్టి టార్చి తెచ్చి పరీక్షించి టచ్ చేశాడు.

"ఆశకు గొంతు నొప్పిగా ఉందట" అంటూ రత్నవైపు ఆరాటంతో చూశాడు

"ఫరవాలేదు తనకు అపుడపుడూ అలాగే అవుతూంటుంది మీారెందుకు కంగారు పడతారు? నేనున్నాను; రమేశ్ ఉన్నారు చూసుకుంటాం" అని ధైర్యం చెప్పింది.

రమేశ్, శేషగిరితో వి. టి. కి వెళ్ళి వీడ్కోలిచ్చి వచ్చాడు

డాక్టర్ శేషగిరి ట్రైను కదిలేముందు:

"ఆశకు పెరుగు వెయ్యవద్దని రత్నతో చెప్పు" అన్నాడు

రమేశ్ ఇంటికి వచ్చేసరికి రత్న ఆశను పడుకోబెడుతోంది ఆశ గొంతునొప్పిగా ఉందని మూలుగుతోంది

రమేశుడికి కొంచెం కంగారుగానే ఉంది

తను ఆఖరి సంవత్సరం చదువుతున్న మెడికల్ విద్యార్థి అని శేషగిరికి, రత్నకు తనంటే నమ్మకం.

కాని, రమేశుడికి తనపై తనకే నమ్మకంలేదు.

రమేశ్ రత్నతో:

"శేషగిరి వెళ్ళకుండా ఉంటేనే బావుండేది" అన్నాడు అతడి కంఠంలోని ఆరాటాన్ని గుర్తించి రత్న:

"మీారెందుకలా భయపడతారు ? డాక్టరయ్యే మీారే అలా భయపడితే, రోగుల గతేం కావాలి ? ఆశకు అపుడపుడు ఇలాగే అవుతూంటుంది. ఫరవాలేదు" అంది శాంతంగా.

రత్న శాంతస్వరం రమేశుడి కలవరాన్ని కొంచెం తగ్గించింది.

రమేశ్ తన గదిలోకి వెళ్ళి పడుకున్నాడు. కాని, ఆశను గురించిన ఆలోచనతో అతడికి నిద్రపట్టలా. తల్లితోబాటు కూతుర్ని కూడా తనెంతగా ప్రేమిస్తున్నాడో ఇపుడే తెలిసివచ్చిందతనికి. రత్నకు చెందిన ప్రతీ వస్తువుపైనా ప్రీతి విశ్వాసాలు పెంచుకున్నాడు తను. రత్న తన కూతుర్ని ఎంతగానో ప్రేమిస్తుందని తెలుసు నతడికి. అపుడంతా ఆశ తన ప్రతిస్పర్థి అని అసూయపడ్డాడు. కాని రత్నా—కూతుర్నితను ఎంతగా ప్రేమిస్తున్నాడో ఇపుడే తెలుసుకుంటున్నాడు

ఈ ఆలోచనలతో అతడికి రాత్రంతా సరిగా నిద్రపట్టలేదు.

ఆశకు ఎలా ఉందోనని రెండుమూడుసార్లు లేచివచ్చి చూసి వెళ్ళాడు. మళ్ళీ (సశేషం)

విశాలోదంతం

13-వ పేజీ తరువాయి

విప్పడింది వెంటనే వెనక్కుతిరిగి మెట్లుదిగి గేటువేపు పరుగెత్తాడు ఆశ్చర్యపోయారు ముగ్గురమ్మాయిలూ. 'నే చెప్పలేదూటే, అతనికి ఆడ పురుగంటే భయం' అని వ్యాఖ్యానించింది విజయ

సిగ్గు చేతనో, భయంచేతనో (! ?) రాఘవ్ తమ వద్దకు వచ్చి మాట్లాడలేకపోతున్నాడని, తామే వెళ్ళి మాట్లాడాలని ఆపూట ముగ్గురూ, రాఘవ్ రూంకు బయలుదేరారు నోట్సు అతనికివ్వాలనే నెపంతో. వీళ్ళు వెళ్ళేటప్పటికి రాఘవ్ రూంలోనే ఉన్నాడు. లుంగీ చుట్టుకుని, బనీను వేసుకుని చాప మీద కూర్చుని ఫ్లాస్కులోని కాఫీ గ్లాసులో పోసుకు త్రాగే ప్రయత్నంలో ఉన్నాడు. ఈ ముగ్గుర్నీ చూడగానే, అతనికి మూర్ఛపోయినంత పనయింది. 'ఏమిటే, ఇలా దండయాత్రకు బయలుదేరారు, అందులోనూ నా మీాదకి' అని ఆశ్చర్యపోయాడు. అంతలోనే తేరుకుని 'రండి ! రండి ! !' అన్నాడు స్వాగతం చెప్తున్నట్లు అభినయం చేస్తూ.

'వచ్చేవాళ్ళను రమ్మని ఆహ్వానించట మెందుకండీ?' అంది విజయ జవాబు ఏమని చెప్పాలో, తోచలేదు కాబోలు, రాఘవ్ మాట్లాడలేదు. తల గీరుకున్నాడ్కు గూడ.

తర్వాత ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో ఆ ముగ్గురికి గూడ తోచలేదు.

'ఇప్పుడే రెండర (కప్పు)లు కాఫీ తెచ్చుకున్నాను. నలుగురం షేర్ చేసుకుందాం' అన్నాడు రాఘవ్ ఛిడియపడూ

'ఇదేం అతిథి మర్యాద?' అన్నది విజయ. అల్మరులోని గాజు గ్లాసుల్ని అందుకున్నాడు రాఘవ్.

'విన్న మాట్లాడాలి రమ్మనమంటే, రాలేదేమండీ !' రాజ్యలక్ష్మి అడిగింది

రాఘవ్ క్షమించమన్నట్లు ముఖంపెట్టి, 'విన్న అర్జంటుగా రూముకు పరుగెత్తాల్సిన అవసరం కల్గిందండీ. అందువల్ల రాలేకపోయాను' అన్నాడు.

'ఇవాళ స్టెయిర్ కేస్‌వద్ద మమ్మల్ని చూచి పరుగెత్తుకువచ్చింది కూడ అందుకే ?' విజయ ప్రశ్నించింది కాఫీ గ్లాసును అందుకుంటూ.

ఒక్క క్షణం మౌనంగా వుండి, 'నిజం చెప్పమంటారా' అన్నాడు రాఘవ్.

'ఏమిటీ! తోట-రాముడిలాగా అడుగుతున్నారు?' విజయ అంది. నల్గురూ నవ్వుకున్నారు.

'మీారు స్టెయిర్ కేస్ దిగుతుండటం, నేను మీాకు ఎదురు రావటం— నా కొక సంఘటన గుర్తుకొచ్చి భయంవేసిందిలెండి' అన్నాడు.

'ఏమిటది?' రాజ్యలక్ష్మి అడిగింది ఈ సారి.

'ఒకసారి.... రెండు సంవత్సరాల క్రితం ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఆ స్టెయిర్ కేస్‌మీాద ఒకరికొకరు అభిముఖంగా వెళ్తూ తారసపడ్డారు. మగవాడు కదా, దారి తొలుగుదామని ఆ అమ్మాయి ఒక ప్రక్కకు తప్పుకుంది. పాపం! అమ్మాయికదా దారి తొలుగుదామని అబ్బాయి అదే సమయానికి అదే ప్రక్కకు ఒదిగి నిల్చున్నాడు. అప్పుడా అమ్మాయి మరో ప్రక్కకు తప్పుకుంది. అదే సమయానికి అబ్బాయీ అదే పని చేశాడు. ఇలా ఒకరి కొకరు దారి తొలుగుదామని ప్రయత్నించటంతో ఎవరూ రెండవవారికి దారినివ్వలేకపోయారు. ఈ దాగుడుమూతలాటకు ఆ అమ్మాయి అపోహపడి అబ్బాయి తనని పరాభవించాడని ప్రిన్సిపాల్‌కు రిపోర్టు చేసింది. ఫలితంగా అబ్బాయికి డిస్మిస్—శ్రీముఖం చేతికొచ్చింది. . నాకూ ఆ గతి పడ్తుందేమోనని భయపడి....'

అమ్మాయిలు ముగ్గురూ ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు.

"మీా ఇంగ్లీషు నోట్సు ఒకసారి ఇస్తారూ?" అన్నది విజయ టాపిక్ మారుస్తూ.

"సారీ, నా ఇంగ్లీషునోట్సు ఎక్కడో పోగొట్టుకున్నానండీ మీా కెవరికైనా దొరికిందా ?"

"బావుంది, మాకు దొరికితే మిమ్మల్నెందుకు అడుగుతాం?"

విజయ—మాటలకు అడ్డువస్తూ, రాజ్యలక్ష్మి అంది :

"నాకు దొరికిందండీ, ఇదిగో."

"చాల థాంక్సండీ ! ఈ పరీక్షల టైంలో అది పోతే, చాల ఇబ్బందిపడేవాడిని. మీా రుణం ఎలా...."

"తీర్చుకోవాలంటే ఒక మార్గముంది. మా కో ఉపకారం చేసిపెట్టాలి."

"ఏమిటది. ?"

"ఇప్పుడా ముఖ్యవిషయాన్ని మీాకు చెప్పటానికే వచ్చాం" అన్నది రాజ్యలక్ష్మి.

"ఏమిటది.?"

"మీా ధర్మారావుమీాద మా విశాల రిపోర్టు ఇచ్చింది ప్రిన్సిపాల్‌కు."

"ఏమని ?"

"ఆ ధర్మారావు తనని మారుపేర్లుపెట్టి పిలుస్తూ అల్లరి చేస్తున్నాడని."

రాఘవ్ ముఖం చిన్నబోయింది. మిత్రుడికి ఏ శిక్ష పడుతుందోననే బాధ అతని ముఖంలో ప్రస్ఫుటమైంది. "ఎంత పొరపాటు చేశారండీ ?" అన్నాడు మెల్లిగా

"పొరపాటేముంది ?" అంది విజయ

"మన ప్రిన్సిపాల్ విషయం మీకు తెలుసు కదా, కర్కోటకుడు. ధర్మారావును డిస్మిస్ చేసినా చెయ్యవచ్చు. అతని భవిష్యత్తు నాశనంకాదూ?" అన్నాడు జాలిగా.

రాజ్యలక్ష్మి జవాబు చెప్పింది: "అవున్లెండి. మీరు మాత్రం మగవాళ్ళుగదూ! మీ ఫ్రెండ్‌ని సపోర్టు చెయ్యక మమ్మల్ని సపోర్టు చేస్తారా? మీ ధర్మారావు మమ్మల్ని అల్లరిపెడ్తూ, మా జీవితాలతో చెలగాట మాడటం బాగుంది గాని, మా రక్షణకు మేము ప్రిన్సిపాల్‌తో చెప్పటం బాగులేదంటారు. అవునా ?"

"నే నలా అనలేదు. అనలేను గూడ. కాని, నాతో మాట మాత్రం చెప్తే, ధర్మారావును మందలించక పోయానా అని."

"అయితే ధర్మారావుకు మీరు గార్డియనా ఏం ఖర్మ ?" అని విజయ అడిగింది.

"మీ రేమైనా అనుకోండి.కాని...."

"ఇప్పుడు మునిగిపోయింది లేదు. మీరు మీ ధర్మారావును మందలించి అతని అల్లరిని మాన్పించండి. అలా జరుగకపోతే, మేం నిజంగా ప్రిన్సిపాల్‌కు రిపోర్టిస్తాం" అన్నది రాజ్యలక్ష్మి దృఢంగా.

"అంటే ఇప్పటికివ్వలేదన్నమాట !" రాఘవ్ ఆశ్చర్యంగా, ఆనందంగా అన్నాడు.

"లేదు. ఇక మీ ప్రయత్నం చెయ్యండి. వస్తాం" అంటూ లేచింది రాజ్యలక్ష్మి.

దారిలో విశాలతో అంది విజయ : "ఏమే విశాలా! ఆ ధర్మారావును అన్ని తిట్లు తిట్టావు. ప్రిన్సిపాల్‌కు రిపోర్టు చేస్తానన్నావ్, ఆ రాఘవ్ ముందు నోరు మెదపలేదేం ?"

"నే నెందుకో మాట్లాడలేక పోయానే" అంది విశాల నెమ్మదిగా.

"ఆఁ !" అని నోరు తెరచింది విజయ.

3

మరి మూడురోజుల తర్వాత కాలేజీకి వస్తూ ఒక వార్తను మోసుకొచ్చింది విజయ ఆ వార్త బరువును అప్పటివరకూ మోసినందుకు అలసినట్లుగా 'హమ్మయ్య' అని నిట్టూర్చింది వెయిటింగ్ రూమ్‌లో కాలు పెడ్తూ.

"ఏమిటి, ఏమిటి" అంటూ ఎగబడ్డది మిత్ర బృందం. వీళ్ళందరినీ కొంచెంసేపు అలాగే అడగనిచ్చి "అసలేం జరిగిందో తెలుసా?" అంది విజయ ఆయాసంనించి తేరుకుంటూ.

"ఏమిటో చెప్పేస్; పెద్ద సస్పెన్సు నువ్వూను" అంది ఓ భామ.

"చెప్పవే" అంది రాజ్యలక్ష్మి ప్రాధేయ పూర్వకంగా

"మన ఎత్తు పారిందే. రాఘవ్...."

విశాల తలెత్తి శ్రద్ధగా వినసాగింది

" .... ధర్మారావును మందలించాడుట విశాల జోలికి పోవద్దని .."

"ఆఁ" అన్నారు అందరూ ముక్త కంఠంతో.

"..... ఆ మీదట వారిద్దరికీ వాదోపవాదాలు జరిగినవిట. ముష్టాముష్టి దాకా ముదిరిందిట వ్యవహారం. చివరకు ఎలాగైతేనేం ధర్మారావు మాట యిచ్చాడుట విశాల జోలికి వెళ్ళనని"

"ఎవరు చెప్పారుట" రాజ్యలక్ష్మి ప్రశ్నించింది.

"అభిజ్ఞ వర్గాలవారు ... అంటే విద్యార్థు లందరూ.... ఎవరి నోట విన్నా ఇదే" విజయ బదులు చెప్పింది.

"కాని, నా కొకటే అనుమానం...." రాజ్యలక్ష్మి వెలిబుచ్చింది.

"ఏమిటే, నీకన్నీ అనుమానాలే" అంది విజయ.

"ధర్మారావు నిజంగా తన ప్రవర్తనను మార్చుకుంటాడా అని"

"ఏమో చూద్దాంగా, తొందరెందుకు."

4

"ఛీ. ఛీ. అందరూ అందరే. పయోముఖ విషకుంభాలు. దేనికైనా ఒక లిమిట్ ఉండాలి. పిల్లికి చెలగాటంగా వుంటే, ఎలుకకు ప్రాణ సంకటమని వీరికి తోచదు గాబోలు; కల్చర్‌లెస్ బ్రూట్స్...."

వెయిటింగ్ రూంలో అడుగుపెడ్తూనే, విశాల అన్న మాటలకు అక్కడ ఉన్నవారంతా విస్తుపోయారు. విశాల బెంచీమీద కూలబడింది ఆమె ముఖం జేవురించివుంది. ఆవేశంతో ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వడివడిగా వస్తున్నాయి.

"ఏమిటే విశాల! మళ్ళీ ఏం జరిగింది ?" అని అడిగింది రాజ్యలక్ష్మి.

"చదువుతున్నారు. సంస్కార ముందంటారు. స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు కల్పిస్తామని వేదికలెక్కి ఉపన్యాసాలిస్తారు మళ్ళీ ." విశాల దండకం చదువుతోంది.

"అసలు సంగతేమిటో చెప్పవే. మళ్ళా ధర్మారావు ఏమన్నా అన్నాడా ?"

"ఏమిటా, ఇదిగో చూడు" విశాల ఒక శుభలేఖను విసిరింది రాజ్యలక్ష్మిపైకి.

రాజ్యలక్ష్మి శుభలేఖను చదివింది: "ఇదేమిటే! విశాలకు, రాఘవ్‌కు పెళ్ళా ! ఏమిటీ వైపరీత్యం"

అమ్మాయిలలో కల్లోలం చెలరేగింది.

"ఇదంతా ఆ రాఘవ్ చేసిన పనే వద్దే అంటే విన్నావూ ? బలగంతంచేసి రాఘవ్ రూమ్‌కు లాక్కెళ్ళావు. మనం అతని రూంకు వెళ్ళటం అలుసుగా తీసుకొని నన్ను ఇంకా అల్లరి చెయ్యటానికి ఈవిధంగా శుభలేఖలు వేయించివుంటాడు రాఘవ్. నిన్న మా నాన్న ఆఫీసు అడ్రసుకు వచ్చిందిట ఇది. ఆయన వచ్చి చూపిందాకా నాకు తెలీదు. ఆయన అగ్గిరాముడైనాడు. నామీదనే అనుమాన పడ్తున్నాడు.... ఇవాళ నేను వస్తుంటే స్టూడెంట్సంతా ఒకటే గుసగుసలు, నవ్వులు...." విశాల కన్నీరు పెట్టింది.

"ఇది రాఘవ్ చేసిన పనిగా తోచటంలేదు. అతను ఇలాంటి పని చేయడు. ఇందులో మోసముండి ఉంటుంది." రాజ్యలక్ష్మికి ధర్మారావు మనసులో మెదిలాడు విశాలను అల్లరిచేయవద్దని రాఘవ్ చెప్పటంవల్ల, కోపంతో ధర్మారావు ఇద్దరినీ ఒకేసారి అవమానపరచాలని ఈ పని చేశాడేమో నని పించింది

"ఇంకా మోసమంటావేమిటే. ఇది తప్పకుండా రాఘవ్ చేసిన పనే. సందేహంలేదు. పైకి ఎవరితోనూ మాట్లాడకుండా ముభావంగా వుండే వాళ్ళే గుండెలుతీసే బంట్లు ఇవాళ వెళ్ళి అతని పని పట్టాను" విశాల ఆవేశంతో అంది.

"ఏం చేస్తావ్ ?" రాజ్యలక్ష్మి అడిగింది.

"చూస్తావుగా "

రాజ్యలక్ష్మి నిట్టూర్చింది. కొన్ని నిముషాలు ఆలోచించి రాజ్యలక్ష్మి అంది : "సరే, సాయంకాలం అందరం కలసి అతని రూంకు వెళ్దాం. అన్ని విషయాలు అక్కడే తెలుస్తవి.... మీ నాన్నగారిని గూడ రమ్మను విశాలా ! ఆయన అనుమానంగూడ రహితమవుతుంది "

5

ఆ రోజు సాయంకాలం ముగుదలు ముగ్గురూ, విశాల—నాన్నగారు, రాఘవ్—రూంకు వెళ్ళేసరికి

పై వారమే!

'మరువలేని మనిషి'

పద్మశ్రీ నర్గిస్ రచన

●

తెరమీద-తెరవెనుక

పైవారమే చదవండి!

● పాతవారిలో కొత్త 'తార'

● కొత్తవారిలో అనుభవం గల పాత 'తార.'

పైవారం ఈ శీర్షికలో చూడండి!

విశాలోదంతం

అతని రూమ్ జనంతో నిండివుంది. గది మధ్యలో రాఘవ్ విచారంగా కూర్చుని వున్నాడు అతని ప్రక్కనే ఒక వయసుమళ్ళిన వ్యక్తి కుర్చీలో కూర్చున్నాడు.

రాజ్యలక్ష్మి వగైరాలను చూడగానే "వియ్యాలవారు వస్తున్నారు; మర్యాదలు జరపండి' అన్నది ఓ గొంతుక. అందరూ నవ్వారు.

రాఘవ్ ఆ మాట వినగానే తలఎత్తి రాజ్యలక్ష్మి-వాళ్ళను చూచి ఎదురువచ్చి "చూశారా! ఏం జరిగిందో, ఎవడో ఫూల్ నన్ను, విశాలగారిని అల్లరిచేయాలని ఈ పని చేసివుంటాడు శుభలేఖ మా నాన్నగారికి పంపారుట. మీ నాన్నగారికికూడ పంపారుగదూ! వీరేనా మీ నాన్నగారు? నమస్కారమండి!" అన్నాడు.

"ఆగు, నీ దొంగనమస్కారాలూ నువ్వూను. నీ సంగతి నాకు తెలియదనుకుంటున్నావా? ఇంటిమంచి వచ్చే డబ్బును జల్సాచేస్తూ, వళ్ళూ-పై తెలియకుండా ఇదా మీరు చదివే చదువు? ఆడపిల్లల్ని అల్లరి చేయడమేనా? నీమీద పరువు నష్టం దావావేసి నిన్ను కోర్టుకు లాక్కపోతే నా పేరు జానకిరామయ్యకాదు.." విశాల తండ్రి ఉగ్రుడైనాడు

"అయ్యా జానకిరామయ్యగారూ! నా దొక మనవి ఈ శుభలేఖలు అచ్చువేయించింది నేను గాదు. నేనే పాపం ఎరుగను ఇలాంటి అల్లరి జరిగినందుకు మీకంటె నే నెక్కువ విచారిస్తున్నాను నిజం నిలకడమీద తెలుస్తుంది. మీ రనవసరంగా ఆవేశపడకండి" అన్నాడు రాఘవ్

"ఆఁ ఆఁ, పైగా నన్నే అనవసరంగా ఆవేశపడొద్దని నీతులుచెప్తావా? చూడు, నిన్నేంచేస్తానో. ..." జానకిరామయ్యగారు మాటలు వెతుక్కున్నారు

ఇంతలో అక్కడ కుర్చీమీద కూర్చున్న పెద్దమనిషి లేచి జానకిరామయ్యగారిని ఎదుర్కొన్నారు "ఏమిటయ్యా! మావాడు ఏమీ ఎరగనంటుంటే వాడిమీదకి లేస్తావ్. ఈ పని చేసింది వాడే అయితే శుభలేఖ నాకెందుకు పంపుతాడు? వెనకా ముందు ఆలోచించి మరీ మాట్లాడండి." లా పాయింట్ తీశాడు దశరధ రామయ్యగారు కొడుకువేపు వకాల్తా పుచ్చుకుని.

"అయ్యా పెద్దలారా! మీకొక నమస్కారం మీకంటే వయస్సులో పెద్దవాణ్ణి. నే నొక్క విషయం మనవి చేస్తాను అవధరించండి. అబ్బాయి మంచివాడు. అల్లరి చిల్లరవాడుకాదు. ఆ సంగతి నాకు తెలుసు. ఇక అమ్మాయి విశాల సంగతంటారా అడగనక్కర్లేదు. సుగుణాల ఖని అని అంటుంటే విన్నాను. వీరిద్దరికీ వివాహమంటూ — ఎగతాళిగానే అనుకోండి— వేసిన శుభలేఖలు అందవలసిన వాళ్ళకు అందరికీ అందినయ్. ఇలాంటి సందర్భంలో మీరు నిజంగానే వియ్యమందితిరా, ఈ శుభలేఖలు అచ్చువేయించినవాడి నోరు నొక్కినట్లుంటుంది. మీరు నవ్వులపాలుకారు. ఆ పైన మీ ఇష్టం" అన్నారు ఆ ఇంటి వోనరు పేరయ్యగారు. ఇలాంటి వివాహాలు ఒకటి రెండు చేయించాడని ప్రతీతిలెండి.

జానకిరామయ్యగారు, దశరధరామయ్యగారు ఒకరి ముఖా లొకరు చూసుకుని జాయింట్‌గా విశాల, రాఘవ్‌లను చూశారు. రాఘవ్ విశాలను చూశాడు. విశాల తల వంచుకుంది. ★

అశోకా రాయల్ టాల్కం పౌడరు మరియు అశోకా స్నో



శిరోజాలు రాలుట

పొత్తయిన పొడవగు శిరోజాల కోసం

సోల్ డిస్ట్రిబ్యూటర్లు.- సుగంధ ఘర్, అహమదాబాద్-1
ఏజెంట్లు:- ఏ. నరోత్తమ్ అండ్ కం., బొంబాయి-2.

MPS-TEL

స్టాకిస్టులు: మెసర్స్ న్యూటన్ ట్రెడింగ్ కంపెనీ, 8, పెద్దునాయక్‌వీధి, మద్రాసు-3.
శ్రీకాకుళం ఏజెంట్లు: మెసర్సు శ్రీ కృష్ణా మెడికల్ & జెనరల్ స్టోర్సు,
పాలచెట్టు రోడ్డు, శ్రీకాకుళం (ఆం. ప్ర.)